ఆదివారం | 16 | ఆగస్టు | 2026 ◆ పేజీలు : 9

ఆగస్టు 17 నుంచి ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రజల సౌకర్యార్థం మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహణ
- మండలంలోని ప్రజలు తమ దరఖాస్తులను మండల స్థాయిలోనే అందజేయాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఆగస్టు 17వ తేదీ నుంచి ప్రతి సోమవారం ప్రజావాణికార్యక్రమాన్నిప్రతి మండల స్థాయిలో కూడా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒకప్రకటనలో తెలిపారు.మండలంలోని ప్రజలు తమ సమస్యలు, వినతులు, ఇతర దరఖాస్తులను మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు.ప్రజల సౌకర్యార్థం ప్రజావాణి

మిగతా 2 లో...

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- ఖమ్మం జిల్లాలో 2,45,213 మంది లబ్ధిదారులకు రూ.57.05 కోట్ల సబ్సిడీతో 18,69,122 గ్యాస్ సిలిండర్లు
- మొదటి విడత 16,243 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు చేయగా, 10,396 ఇళ్లు పూర్తి – రూ.454.97 కోట్ల ఆర్థిక సహాయం
- మహిళల ఉచిత బస్సు ప్రయాణంతో రూ.326.73 కోట్ల ఆదా – 6.14 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు
- ఖమ్మం జిల్లాలో 2,49,454 కుటుంబాలకు రూ.257.22 కోట్ల సబ్సిడీతో గృహజ్యోతి ఉచిత విద్యుత్
- 5 నియోజకవర్గాల్లో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాలు
- మున్నేరు వరదల నియంత్రణకు రూ.525.36 కోట్లతో రక్షణ గోడ
- విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ శాఖల శకటాలు ప్రత్యేక ఆకర్షణ
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

9 లో..

స్మార్ట్ రేషన్ కార్డులతో పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల భరోసా

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

- ఖమ్మం జిల్లాలో 62 వేల కొత్త రేషన్ కార్డులు సుమారు 2 లక్షల మందికి ప్రయోజనం
- 1.06 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ
- ప్రజా ప్రభుత్వంలో ప్రతి రూపాయి పేద కుటుంబాల జీవన ప్రమాణాల మెరుగుదలకే ప్రతి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇప్పటివరకు ఆర్టీసీకి రూ.10,700 కోట్లు ప్రభుత్వం చెల్లింపు
- రేషన్ కార్డుతో ఆరోగ్యశ్రీ, ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు
- స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి స్మార్ట్ రేషన్ కార్డులతో పేదకుటుంబాలకు సంక్షేమ పథకాల భరోసా లభిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఖమ్మం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఉప ముఖ్యమంత్రి

మిగతా 2 లో...

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- ప్రజా సంక్షేమం, అభివృద్ధి ఫలాలు ప్రతి గడపకు చేరేలా ఉద్యోగులు కృషి చేయాలి
- కలెక్టర్ క్యాంప్ ఆఫీస్, జడ్పీ కార్యాలయాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.. జాతీయ జెండా ను అవిష్కరించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, మహనీయుల ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శనివారం జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.అంతకుముందు జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత

మిగతా 2 లో...

గ్రామీణ రవాణా వ్యవస్థ మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- రవాణా మెరుగుదలతో అభివృద్ధికి ఊతం
- బోనకల్ మండలంలో రూ. 7.66 కోట్లతో పలు పనులకు డిప్యూటీ సీఎం శంఖుస్థాపన

బోనకల్,ఆగస్టు 15(ప్రజా జ్యోతి): గ్రామీణ రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల రూపురేఖలను మార్చడమే లక్ష్యంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శనివారం పలు కీలక అభివృద్ధి పనులకు వేడుకగా శంఖుస్థాపనలు చేశారు. బోనకల్ మండలంలో రూ. 7.66 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ముఖ్యమైన అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపనలు చేశారు. బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామం నుండి దబ్బాకుపల్లి గ్రామం వరకు రూ. 4 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటీ లింక్ రోడ్డు పనులకు, చొప్పకట్లపాలెం ఎస్సీ కాలనీలో రూ. 1.06 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత రహదారుల

మిగతా 2 లో...

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

డా. బి.ఆర్. అంబేద్కర్ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని,నేటి స్వేచ్ఛ వెనుక ఎన్నో త్యాగాలు ఉన్నాయన్నారు.ప్రజలు బాధ్యతతో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ఉద్యోగులు నిబద్ధతతో సేవ చేయాలని, దేశ ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు కలలు కన్న సమసమాజ స్థాపన, సామాజిక న్యాయం,సమానత్వం,ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులతో పాటు బాధ్యతలను కూడా కల్పించిందని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేయాలని అధికారులకు సూచించారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు చేరేలా అధికారులు,సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రజలందరూ పరస్పర సోదరభావంతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా సమష్టి కృషి చేయాలని, ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో దీక్షారైనా, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకటరెడ్డి, ఈఈ మహేష్ బాబు, కలెక్టర్ క్యాంప్ కార్యాలయ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ రవాణా వ్యవస్థ మెరుగు పరచడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

(ఇంటర్నల్ సీసీ రోడ్లు) నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. బీటీ రోడ్డు నిర్మాణంతో గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కానున్నాయి. అనంతరం రామాపురం గ్రామం నుండి పాతర్లపాడు వరకు రూ. 2.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు కూడా డిప్యూటీ సీఎం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచుతామని భట్టివిక్రమార్క పేర్కొన్నారు.రహదారుల నిర్మాణంతో గ్రామాలకు మెరుగైన రవాణా వసతులు అందుబాటులోకి వస్తుండటంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఎస్ ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ యుగంధర్ రావు, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులతో పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల భరోసా
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

(మొదటి పేజీ తరువాయి...)

మల్లు భట్టివిక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నేడు స్వాతంత్ర్య దినోత్సవాన్ని కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఘనంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. బ్రిటిష్ పాలనలో శతాబ్దాల పాటు బానిసలుగా జీవించిన భారతీయులు స్వాతంత్ర్యం కోసం ఎన్నో పోరాటాలు చేశారని , 1885లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆవిర్భవించిన అనంతరం బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో పోరాట యోధులు ప్రాణ త్యాగం చేశారని, మరెందరో దశాబ్దాల పాటు జైళ్లలో గడిపారని గుర్తు చేశారు. వారి త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా ఆవిర్భవించిందని, ప్రజలు తమ ప్రభుత్వాలను తామే ఎన్నుకుంటూ స్వేచ్ఛగా జీవించే అవకాశం లభించిందని పేర్కొన్నారు.ప్రజాప్రభుత్వం రాష్ట్రంలోని పౌరులకు రేషన్ కార్డుల ద్వారా కొత్తగా అదనంగా డిజిటల్ కార్డులను అందజేసి ఎటువంటి ఆహార కొరత లేకుండా ప్రజలకందరికీ అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టామని, రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా 1,06,28,092 కుటుంబాలకు రేషన్ కార్డులు అందిస్తున్నామని,3.42కోట్లకుపైగా లబ్ధిదారులకు నెలకు ఒక్కొక్కరికి 6 కిలోల

చొప్పున సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. మార్కెట్‌లో కిలో సన్నబియ్యం ధర రూ.55 వరకు ఉన్నప్పటికీ పూర్తి ఖర్చును రాష్ట్రప్రభుత్వమే భరిస్తూ పేదలకు ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని,సన్నబియ్యం పంపిణీ చేయకుండా దొడ్డు బియ్యం మాత్రమే పంపిణీ చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి కొత్త లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు.రేషన్ కార్డు కేవలం బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా పేద కుటుంబాలకు అన్ని సంక్షేమ పథకాలకు అర్హత కల్పించే ముఖ్యమైన ఆధారమని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని,కొత్త రేషన్‌కార్డు పొందిన కుటుంబాలు కూడా ఆరోగ్యశ్రీ ప్రయోజనం పొందుతాయని అన్నారు.రేషన్ కార్డుల ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు.ప్రజాప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని, ప్రభుత్వంలోని ప్రతి రూపాయిని పేద కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు వినియోగిస్తున్నామని చెప్పారు.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఇప్పటివరకు ఆర్టీసీకి రూ.10,700కోట్లు చెల్లించామని తెలిపారు.మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, గురుకుల విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామని చెప్పారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మహిళలకు ఇందిరమ్మ చీరలు, పేద కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం కోసం రూ.5లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని పేర్కొన్నారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 62వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి సుమారు 2 లక్షల మందికి ప్రయోజనం కల్పించామని తెలిపారు. జిల్లాలో మొత్తం 4,72,267 రేషన్ కార్డులు ఉన్నాయని చెప్పారు. సన్న బియ్యం పంపిణీ విజయవంతంగా కొనసాగుతోందని,ప్రస్తుతం ప్రతి కుటుంబానికినెలకు సుమారు రూ.2,500 నుంచి రూ.3,000వరకు ఆదా అవుతోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా బియ్యం పంపిణీ మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గాల వారీగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఉప ముఖ్యమంత్రి,జిల్లా కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆగస్టు 17 నుంచి ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి...)

కార్యక్రమాన్ని మండల స్థాయిలో నిర్వహిస్తున్నందున, తమ సమస్యలు, వినతులు సమర్పించేందుకు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.మండల స్థాయిలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు, వినతులను మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ నెల 17 న ఖమ్మం కలెక్టరేట్ వద్ద తలపెట్టిన ధర్నా ని జయప్రదం చేయండి

- జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు

మధిర ప్రజా జ్యోతి హామీ ఇచ్చి మూడు సంవత్సరాలు కావొస్తున్న ప్రభుత్వ పెద్దలు మాట నిలుపుకోకపోవడం శోచనీయం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మా రెడ్డి పి ఆర్ టి యు మధిర మండలశాఖ విస్తృత కార్యవర్గ సమావేశంస్థానిక సంఘ కార్యాలయంలో శనివారంమండల శాఖ అధ్యక్షులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు మాట్లాడుతూ పి ఆర్ సి పెండింగ్ డిఏ లు విడుదల సి పిఎస్ రద్దు చేయాలని కోరుతూ పి ఆర్ టి యు ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17సోమవారం ఖమ్మం కలెక్టరేట్ వద్ద తలపెట్టిన ధర్నాకార్యక్రమానికిఉపాధ్యాయులంతా పెద్ద ఎత్తున హాజరై ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. యం ఎల్సి శ్రీపాల్ రెడ్డిగారు, రాష్ట్ర సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పులగం దామోదర్ రెడ్డి సుంకర బిక్షం గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలపై ప్రభుత్వ పెద్దలను అనేకసార్లు కలిసి ప్రాతినిధ్యం చేయటం జరిగిందని ఉపాధ్యాయ పెండింగ్ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం సాచివేత ధోరణి అవలంబించడం తో పి ఆర్ టి యు ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమ కార్యాచరణను చేపట్టామని పి ఆర్ సి, సి పిఎస్ రద్దు తదితర సమస్యల పరిష్కారానికై ప్రభుత్వ పెద్దలు సానుకూలంగా ముందుకు రాకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరములు కావొస్తున్న మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోవటం శోచనీయమని పేర్కొన్నారు. ఈ నెల 17న ఖమ్మంలో జరిగే ధర్నాకు మధిర ప్రాంతం నుండి అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మధిర మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి పోలె సుధాకర్ రాష్ట్ర బాధ్యులు డి .వెంకటేశ్వరరావు జిల్లా బాధ్యులు సిహెచ్ వి.రవికుమార్, కొమ్ము శ్రీనివాసరావు సీనియర్ బాధ్యులు కొలగాని ప్రసాదరావు పురం సంగారావు మధిర మండల బాధ్యులు పిల్లి నరసింహారావు యం డి జమీర్ కె.శాంత బాబు తెల్ల మేకల శ్రీనివాస రావు,చేదే శ్రీనివాస్ రుద్రపోగు శ్రీనివాస్, వివియన్.రాజు మండల మహిళా ఉపాధ్యక్షురాలు పిడిపి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు

టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగరంలోని ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ హెచ్–2843) యూనియన్ వ్యవస్థాపకులు మామిడి సోమయ్య ఆదేశాల మేరకు ఖమ్మం లో ఘనంగా 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా, వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు టిడబ్ల్యూజేఎఫ్ హెచ్–2843 ఖమ్మం జిల్లా అధ్యక్షులు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్ ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులతో కలిసి వారు జాతీయ పతాకానికి ఘనంగా వందనం సమర్పించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య పోరాటంలో జర్నలిస్టులు,పత్రికారంగం వహించిన పాత్ర అత్యంత కీలకమైనదని గుర్తుచేశారు.ఆనాడు స్వాతంత్ర్య సమరయోధులు ఏ ఆశయాల కోసమైతే పోరాటం చేశారో, వాటిని నేటి తరానికి అందించడంలో మీడియా ప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.సమాజ హితమే ధ్యేయంగా పనిచేస్తున్న,జర్నలిస్టుల సంక్షేమం కోసం, హక్కుల పోరాటం కోసం ప్రెస్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఐక్యమత్యంతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, అహర్నిశలు ప్రజల సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తున్న విలేకరుల సంక్షేమానికి తమ టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ –2843సంఘం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన జర్నలిజం వ్యవస్థలో పనిచేస్తున్న విలేకరులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, గుర్తింపు కార్డులు అందించేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి మీకు న్యాయం జరిగే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు.రాత్రింబవళ్లు సమాజం కోసం పనిచేసే విలేకరులకు ఐక్యతే ఆయుధమని, హక్కుల సాధన కోసం జర్నలిస్టులందరూ కలిసికట్టుగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఎలాంటి సమస్యనైనా సంఘం దృష్టికి తీసుకువస్తే ముందుండి పరిష్కరిస్తామని చెప్పారు. ప్రతి జర్నలిస్ట్ సమాజ హితాన్ని కోరుకుంటూ,నిజాయితీతో కూడిన వార్తలను ప్రజలకు అందించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ హెచ్–2843 జిల్లా కోశాధికారి వేములకొండ రమేష్, ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ,కిరణ్,లింగాల రామ్మూర్తి,నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఎలుగోటి వెంకట్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నల్లా రాకేష్ రెడ్డి,టీబీజేఎ జిల్లా కార్యదర్శి కానోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు గంటేల కుమార్, కార్యదర్శి కప్పల మధు గౌడ్,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్, కార్యదర్శి మల్లెల శిల్పా,ఎర్ర రాజేంద్రప్రసాద్ పి.శ్రీను,వి.విజయ కుమారి,బి.వీరన్న, యాంకర్ కీర్తి జ్యోతి,బంక మధు, కిరణ్, వనం నరేష్,వాకచర్ల సురేష్,చల్లగుండ్ల సతీష్, కొండల్, షేక్ మీరా, షేక్ షబ్బీర్, మేదర నాగరాజు,చిన్నంశెట్టి రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఎర్రుపాలెం ప్రజా జ్యోతి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోని జడ్పీ హెచ్ఎస్ ఉన్నత పాఠశాలలోశనివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన వేమిరెడ్డి ఉమాశ్రీకి ప్రోత్సాహకంగా వెంకటాపురం గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి రూ.3,000 నగదు ప్రథమ బహుమతిని అందజేశారు. విద్యార్థులు చదువులో రాణించేందుకు ఇటువంటి ప్రోత్సాహకాలు ఎంతో దోహదపడతాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల కెమిస్ట్ & డ్రగ్గిస్ట్ మండల అధ్యక్షులు కర్ణాటి సుధాకర్ రెడ్డి రాజుపాలెం సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి హైస్కూల్ హెచ్ఎం రత్న మాజీ ఎంపిటిసి దోమందుల సామ్యూల్ వార్డు నెంబర్ శీలం అప్పిరెడ్డి సొసైటీ డైరెక్టర్ బూసిపల్లి వెంకటరెడ్డి గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ, విద్యాభివృద్ధికి అండగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

సమరయోధుల త్యాగాలు మరువలేనివి కొత్తూరు పాలకవర్గం

- ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

సత్తుపల్లి ఆగస్టు15(ప్రజా జ్యోతి) సమరయోధుల త్యాగాలు మరువలేనివని, కొత్తూరు సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం స్వాతంత్ర దినోత్సవ 80వ వేడుకలను గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా ఏర్పాటు చేశారు. సర్పంచ్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో పోరాటాలు చేసి,మన భారతదేశానికి స్వతంత్ర తీసుకొచ్చి, బ్రిటిష్ వారు ఇండియాను వదిలిపెట్టిన ఈరోజు కాబట్టి,స్వతంత్రంగా మన అందరం ఉన్నామని, వారి పోరాటాలు ఎప్పటికీ మరువలేమని అన్నారు. దేశ నాయకుల ఫోటోలకు పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పద్మ,, పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

చింతకాని ఆగస్టు 15ప్రజాజ్యోతి :నాగుల పంచ గ్రామపంచాయతీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ను సర్పంచ్ నారగాని రాంబాయి ఆవిష్కరించి,జాతీయ పతాకానికి వందనం చేశారు.అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, జాతీయ సమైక్యత, ప్రజాసేవ విలువలను వివరించారు.దేశ స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ,వారి ఆశయాలకు అనుగుణంగా గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్,గ్రామ పంచాయతీ కార్యదర్శి బుద్దే చిరంజీవి,వార్డు సభ్యులు గువ్వల వీరదాసు,కంభం సునీత,శెట్టిపోగు నరేష్,బైరు రేణుక, గంధం ఇందిర,అనగాని జానకి,కాసాని బాల కుమార్ గౌడ్,అన్నెపోగు రవి,మాగం వెంకటేశ్వర్లు,గురిజాల జయకుమార్,షేక్ ఖాజాభీ,హై స్కూల్ ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు,ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశ వర్కర్లు,గ్రామస్థులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహనీయుల ఆశయ సాధనకు పునరంకితమవుదాం

- మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత

మధిర ప్రజా జ్యోతి పట్టణ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి.ఈ వేడుకల్లో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సగౌరవంగా వందనం సమర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ,ఈ పవిత్రమైన రోజున మువ్వన్నెల జెండాను ఎగురవేసే మహాభాగ్యం కలగడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.గాంధీజీ,అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి వేలాది మంది త్యాగధనుల పోరాటాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛ అని కొనియాడారు.ఆ మహనీయుల ఆశయ సాధనకు పునరంకితం అవుతూ,ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి మన మధిరను పచ్చని,సుందర పట్టణంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ఈ క్రమంలోనే పట్టణాన్ని పచ్చదనంతో పాటు పరిశుభ్రంగా ఉంచడంలో అహర్నిశలూ శ్రమిస్తున్న మున్సిపల్ కార్మికులే పట్టణాభివృద్ధికి,ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అసలైన వెన్నెముక అని చైర్‌పర్సన్ కొనియాడారు.వారి సేవలను గుర్తించి, మున్సిపాలిటీ పక్షాన పురుష కార్మికులకు రెండు జతల యూనిఫాం దుస్తులు, మహిళా కార్మికులకు నాణ్యమైన చీరలను ఈ పండుగ వేళ బహుమతిగా అందజేశారు.ఇది కేవలం కానుక మాత్రమే కాదని,మున్సిపల్ తరపున వారి శ్రమకు ఇచ్చే అత్యున్నత గౌరవమని స్పష్టం చేశారు. స్వచ్ఛ మధిర నిర్మాణంలో కార్మికులు చూపుతున్న నిబద్ధత అందరికీ ఆదర్శనీయమని ప్రశంసిస్తూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ పాల్,తహశీల్దార్ రాంబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు,వివిధ శాఖల అధికారులు, పట్టణ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అధికారులు

బోనకల్, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా జాతీయ నాయకులకు పూలమాలవేసి నివాళులర్పించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ముందుగా మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి అనంతారం శ్రీనివాస్, మండల తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చల్లూరి సుధాకర్, బోనకల్ పోలీస్ స్టేషన్లో ఎస్సై మాచినేని రవి ,ఐకెపి కార్యాలయంలో మండల సమైక్య అధ్యక్షురాలు తెల్లబోయిన శోభారాణి, కేజీబీవీ పాఠశాలలో ప్రత్యేక అధికారి ఇస్లావత్ సక్కుబాయి, బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ పాసంగులపాటి వెంకట పద్మావతి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్ కుమార్, మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గోపీ చంద్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లింగమనేని నళిని శ్రీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని, దేశానికి ఆ త్యాగమూర్తులు చేసిన సేవలు, త్యాగాలు మరువలేవని అన్నారు. ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో డిప్యూటీ తాహసిల్దార్ అజ్మీర్ లక్ష్మణ్, గిర్దవర్ – 1 సామినేని నరసింహారావు, గిర్దవర్ – 2 జంగం గూడెం మైతిలి, ఐకెపి ఎపిఎం కొట్టే వెంకటేశ్వర్లు, ఈజీఎస్ ఈసీ బండి సత్యనారాయణ, బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మధిర నియోజకవర్గ గాంధీ పదం కన్వీనర్ పాసంగులపాటి కోటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, మాజీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, సిపిఐ మండల కార్యదర్శి వెంగళ ఆనందరావు, బిజెపి జిల్లా నాయకులు తాళ్లూరి సురేష్ ,ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని విధులు నిర్వర్తించాలి

- అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా భాగస్వాములు కావాలి
- ఉద్యోగులు తమ విధులను సమర్థవంతంగా, నిబద్ధతతో నిర్వహించాలి
- జిల్లా కలెక్టరేట్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని విధులు నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.స్వాతంత్ర్య దినోత్సవాన్నిపురస్కరించుకుని ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు.అనంతరం అధికారులు, ఉద్యోగులను ఉద్దేశించి అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించడం వెనుక ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని అన్నారు. దేశం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల సేవలను,త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పేర్కొన్నారు.స్వాతంత్ర్యం ద్వారా లభించిన హక్కులతో పాటు ప్రతి ఒక్కరిపై బాధ్యతలు కూడా ఉన్నాయని తెలిపారు. దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంటూ,తమ విధులను సమర్థవంతంగా,నిబద్ధతతో,బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని అన్నారు.ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని మరింత పెంపొందించాలని అన్నారు. స్వాతంత్ర్యసమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని నిజాయితీ,క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, జిల్లా అధికారులు,కలెక్టరేట్ అధికారులు,ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ తనయుల సేవాభావం

- కోదూమూరు పాఠశాల విద్యార్థులకు షూ పంపిణీ

చింతకాని ఆగస్టు 15 ప్రజాజ్యోతి: మండల పరిధిలోని కొదుమూరు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వందనం గ్రామ సర్పంచ్ ఆవుల నాగేశ్వరావు తనయులు ఆవుల రాజేష్, ఆవుల వినోద్ చేయూత అందించేందుకు ముందుకొచ్చారు. కిన్ క్యూర్ ఫార్మా కంపెనీ వ్యవస్థాపకులైన ఆవుల రాజేష్, హస్మిత మెడికల్ డిస్ట్రిబ్యూటర్ ఆవుల వినోద్ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా స్పందించారు.80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కొదుమూరు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 250 మంది విద్యార్థులకు షూలు అందిస్తామని ఆవుల రాజేష్, ఆవుల వినోద్ వాగ్దానం చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు,ఆకాంక్షించారు.పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల చదువుకు తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని ఆవుల రాజేష్,ఆవుల వినోద్ తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు.సర్పంచ్ ఆవుల నాగేశ్వరావు తనయులు గా రాజేష్, వినోద్‌లు విద్యార్థుల కోసం ముందుకొచ్చి 250 మంది చిన్నారుల కు షూలు అందిస్తామని వాగ్దానం చేయడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.వారి సేవా దృక్పథాన్ని అభినందించారు. ఉత్తమ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ అధికారిగా బత్తుల కార్తీక్.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రం

చింతకాని ఆగస్టు 15ప్రజాజ్యోతి : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఇందులో భాగంగా చింతకాని మండలంలోని జగన్నాథపురం రైతు వేదికలో అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న బత్తుల కార్తీక్‌కు జిల్లా స్థాయి ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పురస్కారం లభించింది.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ చేతుల మీదుగా బత్తుల కార్తీక్ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.రైతులకు వ్యవసాయ శాఖ పథకాలు,ఆధునిక సాగు విధానాలపై అవగాహన కల్పించడంతో పాటు, రైతులకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించినందుకు ఆయనను జిల్లా స్థాయిలో ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కార్తీక్‌ను వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ధనసరి పుల్లయ్య ,రైతులు అభినందించారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తానని కార్తీక్ తెలిపారు.

ఉత్తమ వసతి గృహ సంక్షేమ అధికారిగా కొత్త వెంకటేశ్వరరావు

చింతకాని ఆగస్టు 15ప్రజాజ్యోతి : స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కొత్త వెంకటేశ్వరరావు కు ఉత్తమ వసతి గృహ సంక్షేమ అధికారిగా ప్రశంస పత్రం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా తీసుకొనైనది వసతిగృహ విద్యార్థుల ఆరోగ్యం,విద్య, క్రమశిక్షణ,మరియు గత మూడు సంవత్సరములుగా పదవ తరగతిలో 100% ఫలితాలు సాధించారు ఈ అవార్డుకు వెంకటేశ్వరరావు సార్ ను ఎంపిక చేసినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు,సిబ్బంది అభినందనలు,కృతజ్ఞతలు తెలియజేశారు .

లీజియన్ స్థాయి ఉత్తమ ఉద్యోగులుగా సత్తుపల్లి ఆర్టీసీ సిబ్బంది

- రీజినల్ మేనేజర్ చే ఖమ్మంలో ప్రశంస పత్రాలు నగదు బహుమతి అందజేత

సత్తుపల్లి ఆగస్ట్15(ప్రజా జ్యోతి) 80 స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఖమ్మం రీజియన్ పరిధిలో ఉత్తమ ఉద్యోగులుగా సత్తుపల్లి ఉద్యోగులు నిలిచారు. సత్తుపల్లి డిపో ఉత్తమ ఉద్యోగులకు ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ. సరిరాం నగదు బహుమతి తో పాటు,ప్రశంస పత్రాలను శనివారం అందజేశారు. జిల్లాలో అత్యధికంగా స్పెషల్ హైర్ బుకింగ్ చేసి మొదటి స్థానంలో నిలిచిన కిన్నెర ఆనంద రావు, డి.దేవయ్య హైయెస్ట్ ఇన్సెంటివ్ సెకండ్ ప్లేస్, బి రాంబాబు టీం డ్రైవర్ హైయెస్ట్ ఇన్సెంటివ్ సెకండ్ ప్లెజ్, కే కృష్ణ బెస్ట్ కే ఎం పి ఎల్ సెకండ్ ప్లెస్, వీరితో పాటు ఆఫీస్ నుండి ఎస్కే మస్తాన్ బి ప్రత్యేక బహుమతిని ఖమ్మం రీజినల్ మేనేజర్ నుండి అందుకున్నారు. సత్తుపల్లి డిపో నుండి ఖమ్మం రీజినల్ స్థాయిలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికై రీజనల్ మేనేజర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న ఉద్యోగులను సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ ప్రత్యేకంగా అభినందించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన ఉద్యోగులు కూడా తమ తమ విధులలో ప్రత్యేకతను చాటుకుని సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులను డి యం తోపాటు తోటి ఉద్యోగులు ప్రత్యేకంగా అభినందించారు.

ఇకపై ఎంపీడీవో ఆఫీస్లోనే 'ప్రజావాణి'

రఘునాధపాలెం ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం నుంచి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు రఘునాధపాలెం మండల ఎంపీడీవో అశోక్ కుమార్ తెలిపారు. శనివారం ఎంపీడీవో మీడియాతో మాట్లాడుతూ.మండల ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకు రావచ్చన్నారు. మండలానికి సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజావాణికి హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి తగిన మార్గం చూపుతారని తెలిపారు. ఉదయం 10.00గం.నుండి మధ్యాహ్నం 1.00 వరకు మండల పరిషత్ రఘునాధపాలెం కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలపై దరఖాస్తులు అందజేయాలని ఎంపీడీఓ, కోరారు.

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎన్నిక పై అభిప్రాయ సేకరణ

- బరిలో 11 మంది పేర్లు... విడి విడిగా అభిప్రాయాలు
- మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్ వైపు మొగ్గు...!

నేలకొండపల్లి, ఆగస్టు 15 ప్రజాజ్యోతి : కాంగ్రెస్ పట్టణ అధ్యక్ష పదవి కోసం మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయం లో శనివారం అభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టారు. మండల అధ్యక్షుడు గోవిందరావు సమక్షంలో అభిప్రాయ సేకరణ ను ప్రారంభించారు. తొలుత పట్టణ అధ్యక్ష పదవి కోసం పోటీలో ఉండే పేర్లు ఇవ్వాలని కోరటంతో పట్టణం కు చెందిన 11 మంది కాంగ్రెస్ నాయకులు తమ పేర్లు ను కమిటి కి అందించారు. వారిలో నేలకొండపల్లి మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్,కనమర్లపూడి రమేష్!లక్కం ఏడుకొండలు, కొడిరెక్క వినోద్, సుభాన్, లింగం శ్రీను, నాగిరెడ్డి, కె.సీతారాములు, మేకపోతులు సురేష్. కాశిబోయిన మల్లయ్య, గుడిబోయిన వెంకటేశ్వర్లు లు పోటీ కి సిద్ధమని రంగంలో నిలిచారు. కాగా 11 మంది తో మండల కమిటీ ప్రతినిధులు ప్రత్యేకంగా చర్చించారు. అధ్యక్ష పదవి కోసం ఒకరి పేరు ను సూచించాలని కోరారు.మెజార్టీ అభ్యర్థులు మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్ పేరు ను సూచించినట్లు సమాచారం.అదే విధంగా పట్టణం కు చెందిన సీనియర్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు దాదాపు వంద మందిని విడి విడి గా 11 మంది అభ్యర్థిత్వం పై అభిప్రాయం చెప్పాలని సూచించారు. ఈ మేరకు అత్యధికంగా రాయపూడి నవీన్ వైపు మెగ్గు చూపారు. మొత్తం మీద రాయపూడి నవీన్ పేరు ఏకగ్రీవంగా ప్రకటించే అవకాశం ఉంది.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడారు...కాంగ్రెస్ కార్యకర్తల అభిప్రాయాలను, ఆశావాహుల అభిప్రాయాల జాబితా ను అధిష్టానం కు అందించి త్వరలో ప్రత్యేక సమావేశం లో కమిటి ని ప్రకటించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ లు వంగవీటి నాగేశ్వరరావు, యం.వెంకన్న, జెర్రిపోతుల అంజిని,మైశా శంకర్, బొందయ్య,జెర్రిపోతుల సత్యనారాయణ,' కడియాల నరేష్, చిదుముల జానైడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్య ద్వారానే సామాజిక వికాసం

- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- నిర్మాణ పనుల్లో ఆలస్యం ఉండకూడదు
- పాఠశాల పనులను వేగవంతం చేయాలి
- క్యాలెండర్ ప్రకారమే నిర్మాణాలు పూర్తి కావాలి
- బోనకల్ యంగ్ ఇండియా స్కూల్ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మం, ఆగస్టు15(ప్రజా జ్యోతి): విద్య ద్వారానే సామాజిక వికాసం సాధ్యం అవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. అక్షరమే ఆయుధంగా మలుచుకొని తెలంగాణ బిడ్డలు చదువుకొని బాగా ఎదగాలన్నారు. అక్షరం ద్వారానే అంతరాలు లేని సమాజం నిర్మాణ అవుతుందన్నారు. శనివారం మండల పరిధిలోని లక్ష్మీపురం లో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... నిర్మాణ పనుల్లో ఎక్కడ ఆలస్యం అలసత్వం ఉండకూడదని గుత్తేదారులకు,అధికారులకు తెలిపారు. యంగ్ ఇండియా పాఠశాల పనులను మరింత వేగవంతం చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. నిర్మాణ కార్మికుల సంఖ్యను పెంచుకుని,పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న తరగతి గదులను, హాస్టల్ సముదాయాలను, సైన్స్, కంప్యూటర్స్ ఇతర ల్యాబ్ భవనాలను డిప్యూటీ సీఎం పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్ లో జరుగుతున్న నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.జూనియర్ హాస్టల్స్ విభాగానికి సంబంధించి నాలుగు నిర్మించాల్సి ఉండగా ఇప్పటికే మూడు పూర్తయ్యాయని అధికారులు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఇతర నిర్మాణాలను కూడా కేలండర్ ప్రకారం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కుల, మత, వర్గ, ప్రాంత, ధనిక, పేద తారతమ్యాలు లేకుండా అందరూ ఒకేచోట చదువుకోవాలని లక్ష్యంతోనే ఈ పాఠశాలలను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఒకే చోట విద్యను అభ్యసిస్తే వసుదైక కుటుంబ భావన అందరిలోనూ ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ఇఈ బుగ్గయ్య, ఆర్ అండ్ ఎస్ ఈ యుగంధర్ రావు, పిఆర్ ఎస్ ఈ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధుల ఫలితమే స్వతంత్ర దినోత్సవం

- ఘనంగా స్వతంత్ర దినోత్సవం వేడుకలు

సత్తుపల్లి ఆగస్టు15(ప్రజా జ్యోతి) 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను సత్తుపల్లి, మండలాల్లో శనివారం ఘనంగా నిర్వహించినారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నరసింహ ఆధ్వర్యంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, సింగరేణి కార్యాలయంలో జనరల్ మేనేజర్ వెంకటాచారి, కోర్టు ఆవరణలో ఆరవ అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్ లో సిఐ శ్రీహరి, ఎసిపి కార్యాలయంలో వసుంధర యాదవ్, బెటాలియన్ లో కమాండెంట్, పాఠశాలలో ఎంఈఓ నాగేశ్వరరావు, తాసిల్దార్ కార్యాలయంలో సత్యనారాయణ, ఎంపీడీవో కార్యాలయంలో చిన్న నాగేశ్వరరావు, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ సత్యావతి, గంగారం పి హెచ్ సి లో డాక్టర్ అవినాష్, ఆయా పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు, పంచాయతీల్లో సర్పంచ్ లు, యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి బ్రిటిష్ వాళ్ళు భారతదేశాన్ని పరిపాలించారని, ఆగస్టు 15న పూర్తిగా భారతదేశాన్ని వదిలి వెళ్లిపోవటం పట్ల ప్రతి ఒక్కరు బానిసత్వం నుండి విముక్తి పొందారని వివరించారు. పోరాట యోధుల ఫలితమే ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా జీవిస్తున్నారని అన్నారు. భవిష్యత్ తరాలకి ఇలాంటి కార్యక్రమాలు అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు, గాదె చెన్నారావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

108 ఉత్తమ ఈ.ఎం.టి గా గొల్లమందల కృష్ణ

- డిప్యూటీ సీఎం బట్టి తో ప్రశంసా పత్రం

సత్తుపల్లి ఆగస్టు15(ప్రజా జ్యోతి) సత్తుపల్లి పరిసర ప్రాంతాలలో, 108 సేవలు కొనసాగిస్తున్న గొల్ల మండల కృష్ణ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గా ఆయన సేవలను గుర్తించి, ఉత్తమ ఉద్యోగిగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చేతుల మీదుగా ఖమ్మంలో ఉత్తమ ఉద్యోగిగా అవార్డు పొందినారు. ప్రమాదాలు జరిగి విషయం తెలియగానే, సత్వర సేవలు అందించి ఎందరో ప్రాణాలను కాపాడిన ఘనత దక్కిందని ఉత్తమ అవార్డు కృష్ణకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేయటం,నా సేవలను గుర్తించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఇంకా నా బాధ్యతలను పెంచే విధంగా,నన్ను అభినందించారని ఇంకా మంచి సేవలు చేసి ప్రజల మన్ననలను,అధికారుల నుండి వారి మాట తప్పకుండా, వారికి ఏ లోటు జరగకుండా సేవలను అందిస్తానని అన్నారు. ఈ విధంగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు ప్రకటించడం పట్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెండ్ సురేష్ నారాయణ, 108 సర్వీస్ జిల్లా మేనేజర్ ఆలేటి ప్రణయ్ కుమార్, తోటి సిబ్బంది ఘనంగా అభినందించారు.

విద్యుత్ షాక్ తో పాడి గేదెల మృతి



మధిర ప్రజా జ్యోతి మండల పరిధిలోని మాటూరుపేట గ్రామంలో ఐదు పాడి గేదెలు విద్యుత్ షాక్ తో మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. మాటూరుపే ట చెందిన పాడి రైతులు దనిశెట్టి భాస్కరరావుకు సంబంధించిన పాడి గేదె ఒకటి, సామినేని శ్రీనివాసరావుకు చెందిన పాడిగేదే ఒక టి, ముదిగొండ సీతయ్యకు చెందినది పాడిగేదే ఒకటి, ముదిగొండ ఈశ్వరరావుకు చెందినది దున్నపోతు ఒకటి, దనిశెట్టి వెంకటనర్సయ్యకు చెందిన గేదె ఒకటి. మొత్తం 5 గేదెలుమృతి చెందినట్లు తెలిపారు. వీటి విలువ సుమారు ఒక్కొక్కటి 1,40,000 ఉంటుందని పాడి రైతులు వాపోయారు.

నేలకొండపల్లి TJS పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నేలకొండపల్లి, ఆగస్టు 15 ప్రజా జ్యోతి : 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నేలకొండపల్లి TJS పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాదాసు శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు.మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ: దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహానీయుల, అమరవీరుల సేవలను స్మరించుకున్నారు. మహానీయుల ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, సమాజ పురోగతికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రజా సమస్యల పరిష్కారం లోనూ, ప్రాంతీయ అభివృద్ధిలోనూ పార్టీ ఎల్లప్పుడూ ముం దుంటుందని తెలిపారు.ఈ వేడుకల్లో ఖమ్మం జిల్లా నాయకులు తీగ రాములు, బోయిన రామనాథం, గూగుల్ నాగేశ్వరరావు, మండల పార్టీ నాయకులు, మందడి వెంకటేశ్వరరావు, కాకుబాని మల్లికార్జున రావు, బసవపురం సత్యనారాయణ, గుగులోత్ ఆంజనేయులు, బానోత్ మోహన్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

మంగాపురంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నేలకొండపల్లి ఆగస్టు 15 ప్రజాజ్యోతి: మంగాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను సర్పంచ్ అశోకా రాణి ఆవిష్కరించి,జాతీయ పతాకానికి వందనం చేశారు.అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, జాతీయ సమైక్యత, ప్రజాసేవ విలువలను వివరించారు.దేశ స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ,వారి ఆశయాలకు అనుగుణంగా గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగరాజు, గ్రామ కార్యదర్శి రాధాకృష్ణ, డాక్టర్ మాధవి, గ్రామ ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఏఎన్ఎం ఉమా, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు భూక్యా గోబ్రియా నాయక్, భూక్యసితియా నాయక్, తేజావత్ కోటేశ్వరరావు, తేజావత్ మల్లికార్జున్ రావు , మత్స్యశాఖ పారిశ్రామిక సంఘం ఉపాధ్యక్షుడు రాధాకృష్ణమూర్తి, భూక్య బడక నాయక్, తేజావత్ నాగేశ్వరరావు నాయక్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

మేరా భారత్ మహాన్

- స్వతంత్ర దినోత్సవ పతాక ఆవిష్కరణ చేసినా ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జైయె లూసి

కామేపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 15 కామేపల్లి మండలంలోని ముచ్చర్ల గ్రామ పంచాయతీ యందు గ్రామ ప్రజలకు 80వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేస్తూ గ్రామపంచాయతీలో జాతీయ జెండాను ఎగరవేసి నా సర్పంచ్ జాయె లుసి ముచ్చర్ల సెక్రటరీ ఈ అనురాధ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్స్ గ్రామ పెద్దలు మహిళలు పిల్లలు పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

మువ్వన్నెల జెండాతో మురిసిపోయిన చిన్నారులు

వేంసూరు ఆగస్టు 15 ప్రజా జ్యోతి ఒకప్పుడు జెండా వందనం అంటే హడావుడి అంతా ఇంత కాదు స్కూల్లో చాక్లెట్లు బిస్కెట్లు పంచి పెడతారని ఆనందంతో పిల్లలు స్కూల్ కి వెళ్లేవాళ్లు సంతోషాన్ని వెదజల్లుకునేవారు అయితే రాను రాను కాలక్రమణి స్వాతంత్ర ఉత్సవాలు చిన్నారులు వన్నె తెచ్చే విధంగా ప్రదర్శనలు చేస్తున్నారు చేతిలో త్రివర్ణ పతాకాన్ని పట్టుకొని జాతీయ జెండాతో బుడ్డి బుడతలు మెరిసిపోతున్నారు జాతీయ జెండా లాంటి డ్రస్సులతో చక్కగా ముస్తా బయ్యి స్వాతంత్ర వేడుకల్లో పాల్గొంటున్నారు మరి కొంతమంది చిన్నారులు చక్కని వైట్ గౌన్లు వేసుకుని చేతిలో జెండా పట్టుకొని స్వాతంత్ర సంబరాలు చేస్తూ ప్రత్యేకంగా నిలుస్తున్నారు మొత్తానికి స్వతంత్ర సంతోషాలు పిల్లల్లోనే ఎక్కువగా ఉంది వివిధ స్వతంత్ర సమరయోధుల డ్రస్సులతో వారి వేశాలతో ముస్తాబయి స్వతంత్ర సమర వేడుకల్లో వీళ్లే హైలెటుగా నిలుస్తున్నారు చిన్నారుల చేతుల్లో జెండాలు ఉండి వారు చేస్తున్న సందడి చూస్తే ఎవరికైనా ముద్దాడాలనిపిస్తుంది మొత్తానికి జెండాలు పట్టుకొని స్వాతంత్ర ఉత్సవాలు చిన్నారులు వన్నెతెచ్చారు తెచ్చారు.

బోనకల్ ఈజీఎస్ ఏపీఓకు ఉత్తమ పురస్కారం

- డిప్యూటీ సీఎం భట్టి చేతుల మీదుగా ప్రధానోత్సవం
- అభినందించిన జిల్లా అధికారులు
- భవిష్యత్తు నిబద్ధతతో పనిచేసి పేదలకు సేవలు చేస్తా
- ఈజీఎస్ ఏపీవో బసవోజు కృష్ణకుమారి

బోనకల్, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి): మండలంలో ఈజీఎస్ ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న బసవోజు కృష్ణకుమారికి ఉత్తమ పురస్కారం దక్కింది. ఈ ఉత్తమ పురస్కారాన్ని స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఖమ్మం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతులు మీదుగా అందుకున్నారు. 2025-26 సంవత్సరంలో అందించిన అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ ప్రశంసా పత్రం అందుకున్నారు. శనివారం ఖమ్మంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సమక్షంలో ఏపీవో కృష్ణకుమారి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ) (వీబీ- జీ రామ్ జీ) చట్టం" అమల్లోకి వచ్చిన నేపథ్యంలో గ్రామీణ కూలీలకు 125 రోజులు ఉపాధి కల్పించి ఏపీఓ కృష్ణకుమారి జిల్లా అధికారుల మన్ననలు పొందారు. బోనకల్ మండలంలో దరఖాస్తు చేసిన 15 రోజుల్లో పనికల్పిస్తూ తనకంటూ ఓ గుర్తింపు పొందారు. గ్రామీణ ప్రాంతాల్లో దారి ద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలతో మమేకమై పనిచేసి తనదైన ముద్ర వేసుకున్నారు. జిల్లా అధికారుల ప్రశంసలు కూడా అందుకున్నారు. జిల్లా స్థాయి ఉత్తమ ఏపీఓగా పురస్కారం అందుకున్న సందర్భంగా ఖ మ్మం డీఆర్డీఏ శ్రీరామ్ ఏపీవో కృష్ణకుమారికి అభినందనలు తెలియజేశారు. తన శ్రమ, కృషికి ప్రతిఫలంగా ఉత్తమ పురస్కారం రావడం చాలా సంతోషం గా ఉందని కృష్ణకుమారి అన్నారు. భవిష్యత్తులో కూడా నిబద్ధతతో పనిచేసి పేదలకు సేవలందిస్తానని ఆమె పేర్కొన్నారు.

ఖమ్మం పవిలియన్ గ్రౌండ్‌లో అంగరంగ వైభవంగా 'ఎస్.కె. ట్రేడ్ ఫెయిర్' బటర్ ఫ్లై ఎగ్జిబిషన్!

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం నగర నడిబొడ్డున ఉన్న చారిత్రాత్మక పవిలియన్ గ్రౌండ్‌లో ఎస్.కె. ట్రేడ్ ఫెయిర్ యాజమాన్యం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "బటర్ ఫ్లై ఎగ్జిబిషన్" ప్రజల విశేష ఆదరణతో అత్యంత వైభవంగా నడుస్తోంది. నగర వాసులకు మునుపెన్నడూ లేని కొత్తదనాన్ని, సరికొత్త అనుభూతిని అందిస్తూ ఈ ప్రదర్శన వినోదాల జాతరను తలపిస్తోంది. రంగురంగుల కాంతులు, మనోహరమైన సీతాకోకచిలుకల ఆకృతులు,వైవిధ్యమైన వినోద కార్యక్రమాలతో పవిలియన్ గ్రౌండ్ ప్రాంగణం అంతా ఒక అద్భుత ప్రపంచాన్ని గుర్తుచేస్తోంది.చిన్నపిల్లల నుండి పండు ముసలి వరకు ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకునే రీతిలో ఈ ఎగ్జిబిషన్‌ను ఎంతో సుందరంగా,అటహాసంగా తీర్చిదిద్దారు.పగటి పూట కంటికి ఇంపుగా, రాత్రి వేళల్లో విద్యుత్ వెలుగుల జిలుగులతో అలరిస్తున్న ఈ ప్రదర్శన ఖమ్మం ప్రజలను విశేషంగా ఆకర్షిస్తోంది. నగరంలో ప్రతినిత్యం ఉండే పని ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు కుటుంబ సమేతంగా విచ్చేస్తున్న ప్రజలతో ఎగ్జిబిషన్ ప్రాంగణం కిటకిటలాడుతోంది.

ఎగ్జిబిషన్ అందమైన బటర్ ఫ్లై థీమ్: రకరకాల రంగులు, విభిన్న ఆకృతుల్లో రూపొందించిన భారీ సీతాకోకచిలుకల నమూనాలు పిల్లలను విశేషంగా అలరిస్తున్నాయి. ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు ప్రత్యేక పాయింట్లను ఏర్పాటు చేశారు.

సులభమైన ప్రవేశ రుసుము: సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ఈ ఆనందం అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ప్రవేశ రుసుమును కేవలం రూ. 50 (యాభై రూపాయలు మాత్రమే)గా నిర్ణయించారు.

పిల్లలకు పెద్దలకు ఆకట్టుకునే వినోదాలు: చిన్నారుల కోసం ప్రత్యేకంగా జెయింట్ వీల్, డ్రాగన్ రైడ్స్, బౌన్సీలు, బ్రేక్ డాన్స్, సలాంబో, వాటర్ బోటు , కొలంబస్ డ్రాగన్ ట్రైన్, జంపింగ్, మహారాజ ట్రైన్, గుర్రాల విభాగాలు, కార్ల ఆటలు వంటి అనేక రకాల వినోదపు రైడ్లను ఏర్పాటు చేశారు.

షాపింగ్, తినుబండారాలు: మహిళలు,కుటుంబాల కోసం నాణ్యమైన గృహోపకరణాలు, చేనేత వస్తువులు, ఫ్యాన్సీ జ్యువెలరీ, బొమ్మల స్టాళ్లతో పాటు రుచికరమైన తినుబండారాల (ఫుడ్ కోర్ట్) స్టాళ్లను సిద్ధం చేశారు.ఈ సందర్భంగా ఎస్.కె. ట్రేడ్ ఫెయిర్ నిర్వాహకులు మాట్లాడుతూ "ఖమ్మం నగర ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో అత్యుత్తమ వినోదాన్ని అందించడమే మా ముఖ్య ఉద్దేశం. అందరికీ అందుబాటు ధరలోనే ప్రవేశ రుసుము నిర్ణయించాం.పెవిలియన్ గ్రౌండ్‌కు విచ్చేసి ఈ బటర్ ఫ్లై ఎగ్జిబిషన్‌ను సందర్శించి, మీ పిల్లలతో కలిసి సరదాగా గడిపి, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు.నగర ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులు,మిత్రులతో కలిసి విచ్చేసి ఈ వైభవమైన ప్రదర్శనను తిలకించి విజయవంతం చేయాల్సిందిగా ఎస్.కె. ట్రేడ్ ఫెయిర్ యాజమాన్యం విజ్ఞప్తి చేస్తోంది.

తిరుమలాయపాలెం మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తిరుమలాయపాలెం ఆగస్టు 16 ప్రజా జ్యోతి తిరుమలాయపాలెం మండలం లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రం తహసిల్దార్ కార్యాలయం లో లూథర్ విల్సన్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ కూసుపూడి జగదీష్ ఎంపీడీవో కార్యాలయంలో షేక్ సిలార్ సాహెబ్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో నా రెడ్డి సీతారాం రెడ్డి వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో సూపరింటెండ్ డాక్టర్ కృపా ఉషశ్రీ కస్తూరిబాయ్ కళాశాలలో ప్రిన్సిపాల్ కె రమకుమారి వెటర్నరీ వైద్యశాలలో డాక్టర్ అనూష తిరుమలాయపాలెం విద్యుత్ శాఖ కార్యాలయంలో గద్దం నరేందర్ రెడ్డి ఇందిరా క్రాంతి పథకం కార్యాలయంలో సత్య నారాయణ రాజు పాటు వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ పతాకాలను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు.మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద సర్పం చ్ లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆయా గ్రామ పంచాయతీలలో పం చాయతీ కార్యదర్శులు ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, గ్రామస్తులు జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పలువురు పేర్కొన్నారు.గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.

తిరుమలాపురంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- గ్రామపంచాయతీలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ వీరబాబు

చింతకాని, ఆగస్టు 15ప్రజాజ్యోతి: చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తిరుమలాపురం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాతీయ పతాకానికి వందనం చేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ స్వాతంత్ర్యం కోసం వారు చేసిన త్యాగాలను కొనియాడారు. దేశ ఐక్యత,సమగ్రత,అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సర్పంచ్ వీరబాబు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చాపల మడుగు వీరబాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న కొత్త సామాజిక భద్రతా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అర్హులైన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు,దివ్యాంగులు తదితరులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దరఖాస్తు చేసుకునేలా అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. పింఛన్ కు అర్హత ఉన్న వారు సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు సూచించారు.గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యంగా, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు,గ్రామస్థులు సమన్వయంతో పనిచేయాలని సర్పంచ్ అన్నారు.వేడుకల్లో గ్రామ ప్రజలు, మహిళలు, యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆనందంగా నిర్వహించి, అనంతరం వారికి బిస్కెట్లు,చాక్లెట్లు,స్వీట్లు,పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గోగుల నాగమణి, గ్రామ కార్యదర్శి కొండపల్లి ఉమారాణి,ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వాతి, ఉపాధ్యాయుడు పీతం, అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు నాగ సీతారత్నం, వార్డు సభ్యులు చాపల మడుగు మధు, దారెల్లి సురేష్, గోగుల నరసింహారావు, బండి సైదులు, గోదా వెంకన్న, బండి గోపీనాథ్, గోదప్రసాద్,గోగుల అంజమ్మ,బెల్లంకొండపుల్లయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు, మహిళలు, యువత, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంద్రా జన్మదిన వేడుకలు

- సేవా కార్యక్రమాలు పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

కల్లూరు ఆగస్టు 15: ప్రజాజ్యోతి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య జన్మదిన వేడుకలను కల్లూరు మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కల్లూరు జాతీయ రహదారి కూడలి మరియు అంబేద్కర్ నగర్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ కేక్ లు కట్ చేసి సంద్రాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటీసి సభ్యులు కట్ట అజయ్ కుమార్, డాక్టర్ లక్కినేని రఘు మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో మూడు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా సంద్ర ప్రతి గ్రామలలో, పల్లెలలో చేసిన అభివృద్ధి పనులు గుర్తు చేశారు. ఈ సందర్భంగా 2029 లో రానున్న శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగడం లేదని వాపోయారు. అనంతరం కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బాటసారులకు పులిహోర ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పాలెపు రామారావు, మాజీ జెడ్పిటీసి సభ్యులు కట్ట అజయ్ కుమార్, డాక్టర్ లక్కినేని రఘు, మేకల కృష్ణ, 18వ వార్డు కౌన్సిలర్ పెడకంటి రామకృష్ణ, 17వ వార్డు కౌన్సిలర్ కనపర్తి శ్యామల రాజకుమార్, ఎండి ఇస్మాయిల్, ఎర్ర బోయినపల్లి సర్పంచ్ పోట్రూ శ్రీనివాసరావు, చెన్నూరు సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్లు సర్వనేని పెద్ద అంజయ్య, బోబోలు లక్ష్మణరావు, బీఆర్ఎస్ నాయకులు పెద్ద బోయిన మల్లేశ్వరరావు, కోరకొప్పు ప్రసాద్, ఉప్పు శ్రీనివాసరావు, పుసులూరి శ్రీనివాసరావు, దేవరపల్లి భాస్కరరావు, ఉబ్బన వెంకటరత్నం, యూత్ నాయకులు బానోతు కృష్ణ, బైర్ల వెంకటేశ్వరరావు, చారగుండ్ల ప్రవీణ్, ఖమ్మం పాటి రమేష్, వెంకటేశ్వరరావు, సిహెచ్ కిరణ్, ఎస్ డి ఇంతియాజ్, సిహెచ్ కిరణ్, షేక్ రాఫూ, మేకల హనుమంతరావు, చింతలపూడి కృష్ణ,నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సిపిఎం పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

కామేపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 15 కామేపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ బాధావత్ శ్రీను వేల్పుల శాంతయ్య లావుడియా బావెసింగ్ సాయి కృష్ణ గౌతమ్ పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

- బోనకల్ గ్రామపంచాయతీ నందు ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

బోనకల్, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిపారు. ముందుగా అమరులకు పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ బానోతు జ్యోతి కొండ జాతీయ పతాకాన్ని ఎగరవేసి జాతికి వందనం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ... అమరుల త్యాగాలు మరువలేవని, దేశ ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలు విడిచి అమరులయ్యారని అన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు , గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వేంసూరు 108 పైలట్ కొండ్రు రవికి ప్రశంస పత్రం

- అందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి

వేంసూరు ఆగస్టు 15 ప్రజాజ్యోతి ఈరోజు ఖమ్మం లో జరిగిన 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలో ఖమ్మం జిల్లాలో 108 సర్వీస్ లో పైలెట్ గా అత్యుత్తమ సేవలు అందించి నందుకు గాను వేంసూర్ 108 పైలట్ కొండ్రు రవికి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చే ప్రశంస పత్రం అందజేయబడింది. ఈ సందర్భంగా రవిని108 సర్వీస్ ప్రోగ్రాం మేనేజర్ షేక్. నజీరుద్దీన్ 108 సర్వీస్ జిల్లా మేనేజర్ ఆలేటి. ప్రణయ్ కుమార్ అభినందించారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఎర్రుపాలెం ప్రజా జ్యోతి మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ సంస్థల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జిరాక్స్ ప్రింటర్ బహుకరించిన 1992 సంవత్సరం పూర్వ విద్యార్థులు

తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి, ఆగస్టు 15 : కాకరవాయి జడ్పీ హెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1992వ సంవత్సరం పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు.పాఠశాలలో విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సుమారు రూ.22 వేల విలువైన జిరాక్స్ ప్రింటర్‌ను అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాలకు అవసరమైన సామగ్రిని అందించేందుకు ముందుకు వచ్చినట్లు 1992 బ్యాచ్‌కు చెందిన ఉప్పునూతల నాగేశ్వరరావు తెలిపారు.గతం లో ఇచ్చిన హామీ మేరకు నెలరోజుల్లోపు ప్రభుత్వ పాఠశాలలోని స్టేజీని మరింత పెద్దదిగా, సౌకర్యవంతంగా ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి భవిష్యత్తులో కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని 1992వ బ్యాచ్ పూర్వ విద్యార్థులు తెలిపారు.పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వేంసూరు ఆగస్టు 15ప్రజా జ్యోతి మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ప్రతి గ్రామంలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది ఈ సందర్భంగా మండలంలోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ సంస్థల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల సేవా స్ఫూర్తి

ఎర్రుపాలెం ప్రజా జ్యోతి మండల పరిధిలోని రామన్నపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా 2015–16 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు తమ సేవా గుణాన్ని చాటుకున్నారు.ఇటీవల అకాల మరణం చెందిన తమ సహచర పూర్వ విద్యార్థిని శాంతి కుమారి జ్ఞాపకార్థం, పాఠశాలలోని 2025–26 ఎస్.ఎస్.సి. బ్యాచ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి, రెండో మరియు మూడో ర్యాంకు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల నుండి దిలీప్ మాట్లాడుతూ.. "శాంతి కుమారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, ఆమె పేరు మీద ఈ బహుమతులు అందజేస్తున్నాము. ఈ సంవత్సరం మాత్రమే కాకుండా, భవిష్యత్తులో ప్రతి ఏటా ఎస్ ఎస్ సి లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తాం అని దిలీప్ పాఠశాల యాజమాన్యానికి హామీ ఇచ్చారు.అదేవిధంగా, శాంతి జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం ఇటీవల ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ సేవలను వారు గుర్తు చేసుకున్నారు. పాఠశాల అభివృద్ధిలో మరియు విద్యార్థుల అవసరాల కోసం ఎల్లప్పుడూ తమవంతు సహకారం అందించడానికి తాము సిద్ధంగా ఉంటామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ ప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, 2015–16 నాటి పూర్వ విద్యార్థులు దిలీప్,కరుణాకర్,బాబురావు,ఉదయ్,సాయి,పవన్,రాజా,కిషోర్,ధనలక్ష్మి,ప్రశాంతి,బ్రైటీ,ప్రభణ్య మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

కల్లూరు ఆగస్టు 15 : ప్రజా జ్యోతి స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఐపిఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ దేశ స్వతంత్ర కోసం ఎందరో మహనీయులు స్వాతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని అన్నారు వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛ వాతావరణంలో జీవిస్తున్నామని పేర్కొన్నారు దేశ అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా పనిచేయాలని సూచించారు ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేయాలని ఆయన సూచించారు ప్రజలు కూడా దేశ సమగ్ర అభివృద్ధికి సహకరిస్తూ జాతీయ సమైక్యత సోదర భావాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కార్యాలయ ఆవరణలో దేశభక్తి జాతీయ సమైక్యతను ప్రతిబింబించే వాతావరణం నెలకొంది అనంతరం అధికారులు సిబ్బంది పరస్పర స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ జి సాయి కృష్ణ రెడ్డి, కల్లూరు ఎస్సై డి హరిత, పోలీస్ శాఖ అధికారులు, కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ సొసైటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

- జాతీయ జెండా ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ కుక్కల నరేష్

నేలకొండపల్లి, ఆగస్టు 15 ప్రజాజ్యోతి: 80 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా పైనంపల్లి గ్రామంలో కల్వరి ప్రార్థన మందిరం లో నేలకొండపల్లి పాస్టర్ ఫెలోషిప్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాస్టర్స్, గ్రామ పెద్దలు, గ్రామ పాలకవర్గ సభ్యులు మధ్య గ్రామ సర్పంచ్ కుక్కల నరేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని 32 గ్రామాల్లో దేవుని పరిచర్య చేస్తున్న పాస్టర్స్ ఇలా ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం వేడుక జరపటం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి పాస్టర్ ను అభినందించారు. కార్యక్రమం అనంతరం స్వీట్స్, బిస్కెట్స్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గం పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు బీవీ రత్నం, ఉపాధ్యక్షుడు వడ్లమూడి దేవిడ్ రాజ్, మండల అధ్యక్షుడు పాస్టర్ బి యాకోబు రాజు,మండల ఫెలోషిప్ ట్రెజరర్ పాస్టర్ సూరేపల్లి సుందర్ పాల్, గౌరవ అధ్యక్షులు కే ప్రసంగి, పాస్టర్స్ ఎస్. నాగేశ్వరరావు,పాస్టర్ వై ప్రకాష్, యూ.ఏ షేపు, స్థానిక సంఘ సభ్యులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది

- సర్పంచ్ గంటా తిరుపతమ్మ

ఎర్రుపాలెం ప్రజా జ్యోతి మన దేశానికి స్వాతంత్ర్యం లభించిన పవిత్రమైన రోజును ప్రతి సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకుంటాము. ఎన్నో త్యాగాలు, పోరాటాల ఫలితంగా 1947 ఆగస్టు 15న భారతదేశం బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందిందనీ సర్పంచ్ గంటా తిరుపతమ్మ పేర్కొన్నారు శనివారం మండల పరిధిలోని ముళుగుమాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూమహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు వంటి ఎందరో మహనీయులు దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను అంకితం చేశారు. వారి త్యాగాలను మనం ఎప్పటికీ మరచిపోకూడదు.స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలన నుండి విముక్తి పొందడం మాత్రమే కాదు. దేశాన్ని అభివృద్ధి చేయడం, చట్టాలను గౌరవించడం, పర్యావరణాన్ని కాపాడడం, ఇతరులను గౌరవించడం, బాధ్యతగల పౌరులుగా జీవించడం కూడా మన స్వాతంత్ర్యానికి నిజమైన అర్థమనిమన దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది. కాబట్టి మన మందరం కష్టపడి చదివి, మంచి పౌరులుగా ఎదిగి, దేశ అభివృద్ధికి మన వంతు కృషి చేయాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంటా శ్రీనివాస రావు ఉప సర్పంచ్ మైలవరపు సత్యనారాయణ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డిమాజీ సర్పంచ్ కట్టారపు బ్రహ్మయ్య గ్రామ పెద్దలు రేళ్ళచర్ల శ్రీనివాసరావు ఆర్డబ్ల్యూఎస్ రాష్ట్ర నాయకులు జిల్లేపల్లి బాబురావురేళ్ళచర్ల నరసింహారావు రేళ్ళచర్ల వీరభద్ర రావు జిల్లేపల్లి రాంబాబు జిల్లేపల్లి వెంకట్రావు తొల్లికొండ వీరభద్రరావు రామిశెట్టి వాసు అంగన్వాడీ టీచర్స్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

- విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం అందజేసిన సర్పంచ్, ఉప సర్పంచ్ దంపతులు

బోనకల్, ఆగస్టు 15(ప్రజా జ్యోతి): విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ అన్నారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ ఆధ్వర్యంలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం నగదు బహుమతులు అందజేశారు.పదో తరగతి ఫలితాల్లో 528 మార్కులతో ప్రథమ స్థానం సాధించిన గంగుల హారికకు, 520 మార్కులతో ద్వితీయ స్థానం సాధించిన గంగుల లలితకు నగదు బహుమతులు అందించి అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ... విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారిలో మరింత ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులను ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు కొండ, సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, గంగుల పుల్లయ్య, తేళ్లూరి రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీచంద్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని ప్రతిభావంతులైన విద్యార్థులను అభినందించారు.

విద్యార్థులు దేశ సేవలో ముందుండాలి

- సర్పంచ్ నిర్మల కుమారి

ఎర్రుపాలెం ప్రజా జ్యోతి విద్యార్థులు దేశ సేవలో ముందుండాలని జమలాపురం సర్పంచ్ నిర్మల కుమారి అన్నారు. శనివారం ఎర్రుపాలెం లోని భవిత డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు కాలినడకన జమలాపురం చేరుకొని సర్పంచ్ నిర్మల కుమారి కి 80 స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ అకాడమీలో శిక్షణ పొందుతున్న ప్రతి ఒక్క విద్యార్థి ఆర్మీ నేవీ పోలీస్ తదితర విభాగాలలో మంచి ఉద్యోగాలను పొంది తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఉద్యోగంలో స్థిరపడిన తర్వాత ప్రతి ఒక్క విద్యార్థి అంకితభావంతో దేశ సేవ చేసి అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు అకాడమీ చైర్మన్ పూల నాగరాజు తో పాటుగా సర్దార్ జమలాపురం కళాశాల అధ్యాపకులకు శుభాకాంక్షలతో పాటుగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నాగిరెడ్డి రమేష్,గద్దల శ్రీనివాసరావు రామావత్ గోపి పాల్గొన్నారు.

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం అన్నిరంగాల్లో వేగంగా ముందుకు సాగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక,విద్యుత్,ప్రణాళిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించి ప్రజలను ద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలు,ప్రజా ప్రతినిధులు,అధికారులు,పాత్రికేయులకు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే మహత్తరలక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత:

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.రైతు భరోసా పథకం ద్వారా జిల్లాలో 3,41,913 మంది రైతులకు రూ.427.97 కోట్లు,పంట రుణమాఫీ క్రింద 1,31,760 మంది రైతులకు రూ.912.10 కోట్లు, రైతు బీమా ద్వారా 803 మంది రైతు కుటుంబాలకు రూ.40.15 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని తెలిపారు.అదేవిధంగా 44,568 మంది రైతుల నుంచి రూ.681.49 కోట్ల విలువైన 2,83,956.397 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేశామని చెప్పారు. యాసంగి 2025–26లో 20,085 మంది రైతుల నుంచి 14,62,411.60 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.346.82 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా చెల్లించామని తెలిపారు.జిల్లాలోని 129 రైతు వేదికలు, 62 వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ద్వారా ప్రత్యామ్నాయ పంటలు, ప్రకృతి వ్యవసాయం,వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన సాగు పద్ధతులపై రైతులకు నిరంతర శిక్షణ అందిస్తున్నామని చెప్పారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 3,098 ఎకరాల్లో కొత్తగా ఆయిల్‌పామ్ సాగు చేపట్టేందుకు రూ.29.37 కోట్ల రాయితీ అందించామని, సూక్ష్మ నీటి సేద్య పథకం క్రింద 3,082 ఎకరాల్లో డ్రిప్, స్ప్రింక్లర్ వ్యవస్థలు ఏర్పాటు చేసి రూ.7.37 కోట్ల రాయితీ అందించామని తెలిపారు.

విద్యారంగంలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానం:

సెంట్రలైజ్డ్ మెకనైజ్డ్ కిచెన్ వ్యవస్థను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకుల, రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఖమ్మం జిల్లాలో బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో 66వేల 882 మంది విద్యార్థుల నమోదు జరిగిందని తెలిపారు.ఫౌండేషనల్ లిటరసీ,న్యూమరసీలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉండగా, పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్ స్‌లో 5వ స్థానంలో ఉందన్నారు.అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించేందుకు ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి రూ.200కోట్ల వ్యయంతో మొత్తం 5యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నా మని చెప్పారు. వైరా నియోజకవర్గంలోని ఏన్కూర్, సత్తుపల్లి నియోజక వర్గంలోని తల్లాడ, పాలేరు నియోజక వర్గంలోని తిరుమలాయపాలెం, మధిర నియోజక వర్గంలోని సిరిపురంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని చెప్పారు.మధిరలో నూతనంగా మంజూరైన ఇంజనీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ అనుమతులు లభించాయని, ప్రస్తుత సంవత్సరం పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

వైద్య రంగంలో ఆధునిక సదుపాయాల కల్పన:

ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రూ.23.75 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ భవనాన్ని పూర్తి చేశామని చెప్పారు. CT స్కాన్, 2D ECHO, అల్ట్రాసౌండ్, 20 వెంటిలేటర్లు, క్యాథ్ ల్యాబ్,తదితర ఆధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.వైరాలో రూ.37.50కోట్లతో 100పడకల ఏరియా ఆసుపత్రి,కూసుమంచిలో రూ.45.50కోట్లతో 100 పడకల ఏరియా ఆసుపత్రి, తిరుమలాయపాలెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను రూ.26 కోట్లతో 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసే పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.

సాగునీటి ప్రాజెక్టులతో కొత్త ఆయకట్టు:

సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా పాలేరు లింక్ కాలువతో 1,38,790 ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించ నున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. మున్నేరు–పాలేరు లింక్ కాలువను రూ.107.65 కోట్లతో నిర్మిస్తున్నామని, జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని రూ.630.30 కోట్లతో చేపట్టామని చెప్పారు. మధిర, ఎర్రుపాలెం మండలాల్లోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు అదనపు నీరు అందించే పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.18–L 8.69 కిలోమీటర్ల కాలువ ద్వారా 7,115ఎకరాలకొత్త ఆయకట్టు,1,18,933ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యంగా పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.ఖమ్మం నగరంలో మున్నేరు వరదల నియంత్రణకు రూ.525.36కోట్లతో రక్షణగోడ నిర్మిస్తున్నామని తెలిపారు.

గ్రామీణ ఉపాధి, త్రాగునీటికి ప్రాధాన్యత

వీబీజీ–రామ్‌జీ పథకం క్రింద 1.26 లక్షల కుటుంబాలకు 31.53 లక్షల పనిదినాలు కల్పించి రూ.92.32 కోట్ల వేతనాలు చెల్లించామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.జిల్లాలోని 915 గ్రామాల్లో 1,408 ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్ల ద్వారా 24.88 లక్షలకు పైగా గృహాలకు నల్లా కనెక్షన్లతో త్రాగునీరు అందిస్తున్నామని చెప్పారు. అదనంగా 7,889 చేతిపంపులు, 1,307 పిడబ్ల్యూఎస్ పథకాలు, 292 సింగిల్ ఫేజ్ మోటార్లు, 271 మంచి నీటి బావుల ద్వారా త్రాగునీటి సరఫరా కొనసాగుతోందని తెలిపారు.96 సంవత్సరాల తర్వాత భూముల రీ–సర్వే తెలంగాణలో భూముల సరిహద్దుల వల్ల ఏర్పడుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా దాదాపు 96 సంవత్సరాల తర్వాత ప్రజా ప్రభుత్వం రీ–సర్వే ప్రక్రియ చేపట్టిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. తిరుమలాయపాలెం మండలం కాకరవాయిలో 3,791.38 ఎకరాలు,సత్తుపల్లి మండలం బేతుపల్లిలో 11,782.09ఎకరాలు,కూసుమంచి మండలం భాగవత్‌పీడులో 1,258.17 ఎకరాల్లో రీ–సర్వే కొనసాగుతోందని చెప్పారు. జిల్లాలోని 70 గ్రామాల్లో రీ–సర్వే కార్యక్రమం దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు.

రహదారులు, మౌళిక వసతుల అభివృద్ధి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద రూ.201.76 కోట్ల అంచనా వ్యయంతో 4,678 సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు మంజూరు చేయగా 3,550 పనులు పూర్తి చేశామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.ఖమ్మం ఆర్‌అండ్‌బీ సర్కిల్ పరిధిలో 2,245.68 కిలోమీటర్ల రహదారులతో పాటు రూ.3,169.39 కోట్ల అంచనా వ్యయంతో 179 అభివృద్ధి పనులు మంజూరు కాగా, 68 పనులు పురోగతిలో, 13 పనులు పూర్తయ్యాయని చెప్పారు.హ్యామ్ క్రింద రూ.1,227.13 కోట్లతో 37 రహదారి పనులు, రూ.180 కోట్లతో మున్నేరు తీగల వంతెన, రూ.130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల,ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రూ.1,583 కోట్లతో కోదాడ–ఖమ్మం ఎన్హెచ్–365Aనాలుగు వరుసల రహదారి నిర్మాణం 100 శాతం పూర్తయిందని,ఖమ్మం–దేవరపల్లి ఎన్ హెచ్–365 బిజిలో ప్యాకేజీ–1 పనులు 99 శాతం,ప్యాకేజీ–2, 3 పనులు 100 శాతం పూర్తయ్యాయని చెప్పారు. రూ.678 కోట్లతో వరంగల్–ఖమ్మం ఎన్హెచ్–163జినాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.పరిశ్రమలు, ఉపాధి అవకాశాల విస్తరణ

టీజీ ఐపాస్ ద్వారా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రూ.577.74కోట్ల పెట్టుబడితో 1,836మందికి ఉపాధి కల్పించే 153 పరిశ్రమలకు సంబంధించిన 319 అనుమతుల దరఖాస్తులు అందగా, 240అనుమతులను సకాలంలో మంజూరు చేశామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.టీ–ఐడియా, టీ–హైడ్ పథకాల ద్వారా 211 పరిశ్రమలకు రూ.18.02 కోట్ల పెట్టుబడి రాయితీలు అందించామని, ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం క్రింద 155 స్వయం ఉపాధి యూనిట్లకు రూ.5.50 కోట్ల సబ్సిడీ మంజూరు చేసి 575 మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని చెప్పారు.

పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

ఖమ్మం ఖిల్లాకు రూ.15కోట్లతో రోప్‌వే,పర్యాటక సౌకర్యాల అభివృద్ధికి పాలేరు సరస్సుకు రూ.5 కోట్లు, నేలకొండపల్లి బౌద్ధ స్తూపానికి రూ.2.50 కోట్లు, మధిర పెద్ద చెరువుకు రూ.6 కోట్లు, మామునూరు పేట చెరువుకు రూ.9 కోట్లు మంజూరు చేశామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.మధిర నియోజకవర్గంలోని చింతకాని లేక్, మాటూరు, చిరుమర్రి, ముత్తారం, కలకోట ట్యాంక్‌బండ్ లు, బయ్యారం లేక్ అభివృద్ధికి రూ.30.60 కోట్లు మంజూరు చేసి పనులు దశలవారీగా చేపడుతున్నామని చెప్పారు. ఖమ్మం నగరంతో పాటు మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి అమృత్ పథకం క్రింద ఖమ్మం నగరంలో రూ.229.08కోట్లతో త్రాగునీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేసి 75,318గృహాలకు నల్లా కనెక్షన్లు, 25నీటి నిల్వ ట్యాంకుల ద్వారా సురక్షిత త్రాగునీరు అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. 2024లో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపాలిటీలో మౌళిక సదుపాయాల అభివృద్ధికి రూ.15 కోట్లతో పనులు చేపట్టి 60 శాతానికి పైగా పూర్తి చేశామని చెప్పారు. రహదారులు, డ్రైన్లు, పార్కులుపారిశుధ్యం తదితర అభివృద్ధి పనులకు రూ.75 కోట్లు,త్రాగునీటి మౌళిక సదుపాయాలకు రూ.11 కోట్లు, ట్యాంక్ బండ్ అభివృద్ధికి రూ.1.84 కోట్లు కేటాయించి పనులు చేపట్టామని తెలిపారు.మధిరలో టియుఎఫ్ఐడిసి ద్వారా రూ.128కోట్లతో భూగర్భ మురుగు కాలువల వ్యవస్థ, 4 ఎస్టీపీ లు, 102 కిలోమీటర్ల సీవర్ లైన్ల నిర్మాణం చేపట్టగా ఇప్పటికే 60.40 కిలోమీటర్ల పైప్‌లైన్, 2,245 మ్యాన్‌హోల్స్, 777 ఇన్‌స్పెక్షన్ ఛాంబర్లు పూర్తయ్యాయని చెప్పారు. అమృత్–2.0 క్రింద మధిరలో రూ.17.09 కోట్లతో మంచినీటి పథకం, రూ.15 కోట్ల నగరాభివృద్ధి పనులు 88 శాతం పూర్తయ్యాయని తెలిపారు.ఎన్డిఎఫ్ క్రింద రూ.140 కోట్లతో ప్రధాన వర్షపు నీటి కాలువలు, వైరా నదికి రిటైనింగ్ వాల్ నిర్మిస్తూ వరదముంపుకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు.వైరా మున్సిపాలిటీలో అమృత్–2.0 క్రింద రూ.26.87 కోట్లతో త్రాగునీటి పథకం, రూ.6 కోట్లతో ప్రధాన వర్షపు నీటి కాలువ, రహదారి అభివృద్ధి,రూ.4.75 కోట్లతో సీసీ రోడ్లు,డ్రైన్ల నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. వైరా పట్టణంలో రూ.7.40 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్, రూ.46.42 కోట్లతో వివిధ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని చెప్పారు. కల్లూరు మున్సిపాలిటీలో నగరాభివృద్ధి పథకం క్రింద రూ.15 కోట్లతో 34 పనులు చేపట్టగా, రూ.1.50 కోట్లతో 4 పనులు పూర్తయ్యాయని, రూ.13.50 కోట్ల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.సత్తుపల్లి మున్సిపాలిటీలో నగరాభివృద్ధికి రూ.15కోట్లతో 34పనులు చేపట్టగా, 10 పనులు పూర్తయ్యాయని చెప్పారు. టియుఎఫ్ఐడిసి క్రింద రూ.7 కోట్లతో అభివృద్ధి పనులు, అమృత్–2.0 క్రింద రూ.19.20 కోట్లతో మంచినీటి పథకంలో 24 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మాణం పూర్తయిందని తెలిపారు. అనంతరం ఫ్రీడమ్ ఫైటర్స్ వేపల వెంకట సుబ్బారావు, గాదె సుగుణ రావు, పుచ్చకాయల రామయ్య, ఎస్.కె. జాన్ మహ్మద్, పంతంగి రాజేశ్వరి,మేడిపల్లి భవానీదేవి,ఆళ్ళ సీతారామయ్య,కె.స్వరాజ్యంమందపల్లి శశిరేఖమ్మలను ఉప ముఖ్యమంత్రి ఘనంగా సన్మానించారు.విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన నృత్య,సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అభినవ రుద్ర స్కూల్, కెపిఎం స్కూల్, ఏజిహెచ్ఎస్, గొల్లగూడెం, హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్, సంభానీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థుల ప్రదర్శనలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆసక్తిగా తిలకించి వారి ప్రతిభను అభినందించారు.

ఆకట్టుకున్న ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా శకటాలను ఏర్పాటు చేశాయి.హౌసింగ్ శాఖ,పౌరసరఫరాల శాఖ,విద్యుత్ శాఖ, ఆర్టీసీ,డిఆర్డిఏ.,రవాణా శాఖ,అటవీ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు.ఆయా శాఖల ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా రూపొందించిన శకటాలను పరిశీలించి సంబంధిత అధికారులను అభినందించారు.అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి ఆయా శాఖలు అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విశిష్ట సేవలు అందించిన అధికారులు,ఉద్యోగులకు ఉప ముఖ్యమంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్ ,ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్,పోలీసు,స్వాతంత్ర్య సమరయోధులు,వారి కుటుంబ సభ్యులు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు, మీడియా ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.